

## శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడిగా బొబ్బి లి మనోజ్ ముదిరాజ్

శంషాబాద్ రూరల్, నవంబర్ 5: శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## ఇంటింటికీ ఉచితంగా తాగునీరు

- హామీని నిలబెట్టుకున్న బీఆర్ఎస్ సర్కార్
- 26,700 మందికి ఉచితంగా తాగునీరు
- ప్రతి నెలా రూ.66,75లక్షలు భరిస్తున్న సర్కారు

మణికొండ, నవంబర్ 5: తెలంగాణ సర్కారు ఏర్పడినప్పటి నుంచి ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేసింది. పేదలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొకుండా అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తూనే స్వచ్ఛమైన తాగునీటిని ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో నగరంలోని పేదలకు ఉచితంగా తాగునీటిని అందించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని అమలు చేసిన దాఖలాలు లేవు. ఎంతటి వేసవికాలంలోనూ తాగునీటికి కటకట లేకుండా నిరంతర విద్యుత్‌తో పాటు నిరంతర తాగునీటిని ఉచితంగానే పేదలకు అందించడం చారిత్రాత్మక నిర్ణయం. దేశంలో ఎక్కడా ఇలాంటి ఆదర్శనీయమైన పథకాలు అమలు కావడం లేదనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. పేదల సంక్షేమాన్ని కాంక్షించే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు పర్చారు. ప్రధానంగా హైదరాబాద్ నగరానికి మంచినీటి సమస్య ఎంతో ఉండేది. ఈ సమస్య పరిష్కారానికి కృష్ణ జలాలను పైపుల ద్వారా హైదరాబాద్ నగరానికి తీసుకు వచ్చి మంచి నీటి సమస్యను పరిష్కరించారు. నిరు పేదలైన వారికి నెలకు ఉచితంగా మంచినీటిని అందజేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్లలో నిరు పేదలైన 26,700 మందికి ఉచితంగా తాగునీటిని అందిస్తున్నారు. ప్రతి నెల ప్రభుత్వమే రూ.66లక్షల 75వే నీటి బిల్లులు భరిస్తున్నది. దీంతో పేద ప్రజలు సంతోషంగా జీవనం సాగిస్తున్నారంటే అందుకు సీఎం కేసీఆర్ మంచి ఆలోచనే. కరెంటు పోతదనే రంది లేదు.. నీళ్లు రావనే ఆందోళన లేదు.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అనేక సంక్షేమ పథకాల అమలు ఒక్క బీఆర్ఎస్ సర్కారుతోనే సాధ్యమౌతుంది. అందుకే ప్రజలు కూడా బీఆర్ఎస్ సర్కారే కావాలని కోరుకుంటుండటం విశేషం.

### బిల్లుల వసూలుకు స్వస్తి పలికిన సీఎం కేసిఆర్



అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసిఆర్ పెద్ద పీట వేస్తున్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుంది. పేద ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన ఉచిత మంచి నీటి పథకంతో పేదలకు ఎంతో లబ్ధి చేరుకుంది. గత ప్రభుత్వం నీటిని డబ్బులకు అమ్ముకున్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయం.

– గాధీ సూర్యకుమారి, మైలార్‌దేవ్‌పల్లి

### నిత్యం తాగునీరు సరఫరా



గతంలో ఒక రోజు నీరు వస్తే వారం రోజులు వచ్చేవి కాదు. ఇప్పుడు మాత్రం రోజు విడిచి రోజు సక్రమంగా నీరు వస్తున్నాయి. అది కూడా ఉచితంగా రావడంతో ఎంతో బాగుంది. సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకున్నారు. ఆయన పేదల పక్షపాతిగా నిలుస్తున్నారు. ప్రభుత్వం ప్రతి మంచినీటి కనెక్షన్‌కు ఉచితంగా 20 వేల లీటర్ల మంచినీటిని ప్రతి నెల అందించే పథకం ఎంతో సౌలభ్యంగా ఉంది.

– మీరాభాయ్, మైలార్‌దేవ్‌పల్లి

# అభివృద్ధిని చూసి ఓటేయండి

- స్వపరిపాలనలో ఆదర్శంగా పల్లెలు
- బీఆర్ఎస్ హయాంలోనే అద్భుత ప్రగతి
- కార్యకర్తలకు అండగా గులాబీ జెండా
- నిరంతర అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం
- ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్ గౌడ్



బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ, నవంబర్ 5: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ సూచించారు. కిస్మత్‌పూర్‌లో ఆదివారం శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ బీఆర్ఎస్ నాయకులతో ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నాయకులకు, కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించి కారు గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు.

**హైదర్షాకోట్‌లో..**

హైదర్షాకోట్‌లో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పలు బస్తీల్లో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, సంతోషి రాజిరెడ్డి పలువురు మహిళలతో కలిసి ఇంటింటా బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, సాగర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాందాస్, సురేశ్‌గౌడ్, మల్లేశ్ యాదవ్, పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, రజాక్ రాజు, షామిలేటు రాజు తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

మణికొండ, నవంబర్ 5: అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని మణికొండ మున్సిపల్ సమన్వయకర్త తలారి మల్లేశ్ ముదిరాజ్ తెలిపారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల్లో స్థానిక నాయకులు వెంకటేశ్‌యాదవ్, నర్సింహ, రామకృష్ణారెడి, శ్రీరాములు, రూపారెడ్డి, లక్ష్మీశ్రీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేస్తూ చేపట్టబోయే కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకే ఓటువేయాలంటూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి ప్రజల కళ్లముందే కనిపిస్తోందని, తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమలలో మణికొండ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, నరసింహ, ఆల్‌కాలనీస్ సమాఖ్య అధ్యక్షుడు సీతారాం, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, ప్రత్యూష ఫౌండేషన్ అధ్యక్షురాలు సరోజిని, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, నాయకులు కుమార్, శ్రీకాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే న్యాయం..**

శంషాబాద్ రూరల్, నవంబర్ 5: బీఆర్ఎస్‌తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని శంషాబాద్ మండల అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం శంషాబాద్ మండలంలోని ఎర్రకుంట తండాకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ నాయకులు నీరటి రాజుముదిరాజ్, శ్రీనివాస్‌రెడి, సత్యనందం పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతుంది..**

మణికొండ, నవంబర్ 5: బీఆర్ఎస్‌కు ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, మండల ప్రెసిడెంట్ నర్సింహ, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రవీణ్‌యాదవ్ అన్నారు. నార్సింగి మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ జి.శివారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమాలతో పాటు రానున్న రోజుల్లో చేసే అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మహేశ్‌రెడ్డి, పొన్న రమేశ్, విశ్వనాథ్, యాదగిరి, దండుగుల, అరికె రాము, అరికె మల్లేశ్, సునీల్, శ్రీధర్, యాదిలక్ష్మీరెడ్డి, సురేశ్, పవన్, మాస్టర్ శ్రీకాంత్, చింటూ, శ్రీను, శ్రీకాంత్, నవీన్, కామేశ్, అరుణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





వంట చేస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న ప్రముఖ సినీనటి లక్ష్మి, తదితరులు.. ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరుతున్న గిరిజన యువకులు



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు



నార్సింగిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, మండల ప్రెసిడెంట్ నర్సింహ, తదితరులు



హైదర్షాకోట్ బస్తీల్లో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, తదితరులు